క్రియాజన్య విశేషణాల తర్వాత అవధి బోధక సర్వనామాలు మాత్రమే రాగలవు.

ఉదా: వచ్చినవాడు
* వచ్చిన వీడు

భాష ఆధునీకరణ - ప్రసార మాధ్యమాల పాత్ర

ఆధునిక భావాలను, అవసరాలను, పరిస్థితులను అనుగుణంగా భాష ఎదగడమే భాషా ఆధునీకరణ. అందువల్ల ఆధునిక పరిస్థితుల్లో ఆవిర్భవించిన ప్రసార మాధ్యమాలను అనుకూల భాషగా తెలుగు భాష మారటం కూడా తెలుగు భాషా ఆధునీకరణలో ఒక భాగమే. ప్రసార మాధ్యమాల భాష ఇతర భాషా ఆధునీకరణ సాధనాల కన్నా ప్రాధాన్యంగా ఉంటుంది. అందుకే భాష ఆధునీకరణ ప్రసారమాధ్యమాలను అవసరాలు అది వాటి ఫలితమేనా కాదా!

ముద్రణా మాధ్యమమైన వార్తాపత్రికలు గ్రాంథికం నుంచి శ్రవణ మాధ్యమమైన రేడియో, దృశ్య శ్రవణ మాధ్యమమైన సినిమా - టివి శిష్ట వ్యావహారికం నుంచి ఆది తేలికైన తమ స్వభావ సిద్ధమైన అవసరాల కారణంగా జనప్రియంగా మారేందుకు గాను వాడుక భాషలోకి మారాయి. ఆంధ్రప్రదేశ్ లో టి.వి. లేదా దృశ్యశ్రవణ మాధ్యమం ప్రవేశించే నాటికే వాడుక భాషను సర్వత్రా ప్రమాణ భాషగా వేళ్ళూనుకొని పోయి ఉండటంతో టి.వి. మొదటి నుంచీ వాడుక భాషలోనే ఉంది. ఈ విధంగా గ్రాంథిక భాషా స్థానంలో వాడుక భాష ప్రమాణ భాష కావడమనే తెలుగు భాషా ఆధునీకరణ పరిణామంలో తొలి దశలో ప్రసార మాధ్యమాలు/ వాటి అవసరాల రీత్యా కీలక పాత్ర పోషించాయి.

తెలుగు భాష ఆయా ప్రయోగ సందర్భాల కనుగుణమైన ప్రయోగ భేదాలుగా / భేద రీతులుగా (registers) రూపుదిద్దుకోవడమే తెలుగు భాష ఆధునీకరణ అని చెప్పవచ్చు. వార్తాపత్రికలు, రేడియో, టి.వి, సినిమా తమ తమ <u>తెలుగు</u> ప్రయోగభేద రీతులను ఆయా అవసర కాలం లోనే రూపొందించుకోగలిగాయి, తద్వారా తెలుగు భాషని ఆధునీకరణ గావించాయి. ఇంగ్లీషు వార్తాపత్రికలు, B.B.C. వంటి విఖ్యాత రేడియో సంస్థలు ఆవిధంగా ఈ ప్రయోగ భేద రీతుల్ని రూపొందించడం లో నమూనాలు గా పని చేశాయి.

~~ఉదా~~: వార్తల నివేదన పరిభాష లో

"అభిజ్ఞ వర్గాల భోగట్టా" (According to knowledgeable sources)

"విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం" (According to releable sources)

"ఇది ఇలా ఉండగా" (Meanwhile)

సినిమా రంగంలో సాంకేతిక పరిభాషకి కల్పించబడ్డ తెలుగు అనువాదాలకంటే ఆంగ్ల అరువుపదాలే ప్రాచుర్యం పొందాయి. ఆంగ్ల అరువు మాటల్ని స్వీకరించడమనేది కూడా తెలుగు భాష ఆధునీకరణలో ~~అంతర్భాగమే~~ !

~~ఉదా~~: కెమెరా, డైరెక్టర్, హీరో, హీరోయిన్, విలన్, ఫైట్స్, సాంగ్స్, కామెడీ, ట్రిక్కు, డైలాగులు

రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక, వైద్య, క్రీడా, యుద్ధ తదితర వైవిధ్య రంగాలకి చెందిన వార్తలు ~~అంతర్జాతీయ~~ స్థాయిలో ~~ఆధునిక~~ సమకాలీన విషయాల్ని తెలుగు వారికి అందించే ప్రసార మాధ్యమాల లో

నిర్వహిస్తున్నందున ప్రసార మాధ్యమాలు ఆయా రంగాల్లోని నూతన పదజాలాన్ని తెలుగులో సృష్టించడం లో కూడా సహాయపడుతున్నాయి. ప్రసార మాధ్యమాలకి ప్రజా బాహుళ్యం పై ఉండే విస్తృత ప్రభావం కారణంగా శాస్త్రగ్రంథాలు, అధికార పత్రాలు మొ॥ ఇతర ప్రయోగ భేదాల వారు ప్రసారమాధ్యమాలు సృష్టించిన పదజాలాన్ని స్వీకరిస్తున్నారు. ఈ విధంగా చూస్తే తెలుగు భాషా ఆధునీకరణలో ప్రసారమాధ్యమాలది మార్గదర్శక నాయకత్వ పాత్ర.

ఉదా: కనీస మద్దతు ధర, విలువ ఆధారిత పన్ను

ఉదార ఆర్థిక విధానం — ఆర్థిక రంగం

ద్వైపాక్షిక చర్చలు, విస్తృత మండలం, నిర్దిష్ట ఒప్పందం,

అంగీకార పత్రం (MOU) — రాజకీయ రంగం.

అనువాద రూప ఆధునీకరణ గాక


(1) ప్రజల నిత్యవ్యవహారంలోని ప్రజలచే సృష్టించబడిన పదాలను కూడా ఆధునికావసరాలకు తగినట్లుగా ప్రచారం లోకి తేవడం ద్వారా

(1) వివిధ ప్రాంతీయ, సామాజిక మాండలికాల ప్రభావాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రమాణీకరించడం ద్వారా

(1) శాస్త్రగ్రంథాలు మొ॥ ప్రయోగ భేదాలలోని పదజాలానికి సందర్భానుసారంగా ప్రాముఖ్యం కల్పించడం ద్వారా

(1) అన్యదేశ్యాలను అవసరమైనప్పుడు స్వీకరించడం ద్వారా

ఇలా పలు రీతుల్లో ప్రసారమాధ్యమాలు తెలుగు భాషా ఆధునీకరణ లో కీలక పాత్ర పోషిస్తున్నాయి.



తెలుగు వాక్య రచనా విన్యాసం

వాక్య నిర్మాణాన్ని బట్టి వాక్యాలు సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త అని మూడు విధాలు. సామాన్య, సంయుక్త వాక్యాలు క్రియారహితాలు లేదా క్రియాసహితాలు గా ఉండొచ్చు. సంశ్లిష్ట వాక్యాలు మాత్రం తప్పని సరిగా క్రియాసహితాలే అవుతాయి.

సామాన్య వాక్యాలు : వాక్యానికి ఉండాల్సిన రెండు లక్షణాలు ఒక ఉద్దేశ్యం ఒక విధేయం మాత్రమే ఉంటే అవి సామాన్య వాక్యాలు.


క్రియారహితాలు : ఏక పదార్థ బోధకమైన రెండు నామాలు పక్కపక్కన చేరిస్తే క్రియారహిత వాక్యాలు ఏర్పడతాయి. ఉద్దేశ్యం సాధారణంగా సర్వనామంగాని, విశేష్యనామం గాని అయి ఉంటుంది. సర్వనామం విశేషణంగా ఉన్న సామాన్య నామం కూడా ఉండవచ్చు. రెండో నామం సిద్ధ నామం గాని, విశేషణాదుల నుండి నిష్పన్నమైన నామం గాని కావచ్చు.

ఉదా: అతను డాక్టరు — సీత లాయరు
ఈమె మంచిది — ఈ డాక్టరు మంచివాడు
ఆ అమ్మాయి సీత

క్రియాసహితాలు :

కర్తృ రహిత వాక్యాలు — నాకు ఆకలిగా ఉంది

కర్తృ సహిత వాక్యాలు — నేను ఆకలిగా ఉన్నాను.



క్రియ ముందు ఏ పదం ఉంటే ఆ పదానికి ప్రాధాన్యత వస్తుంది.

ఉదా: రాము పండు తింటున్నాడు.

పండు రాము తింటున్నాడు.

క్రియను సాధారణంగా మార్చి వాక్యంలో ఏ క్రియేతర పద బంధాన్నయినా విధేయ స్థానంలో వాడటం ద్వారా కూడా ప్రాధాన్య వివక్ష చేయొచ్చు.

ఉదా: అతను ఊరి నుంచి వచ్చింది నిన్న

అతను నిన్న వచ్చింది ఊరి నుంచి

నిన్న ఊరి నుంచి వచ్చింది అతను.

కర్మ ప్రధాన వాక్యాలు — **కర్మణి ప్రయోగం**

ఉదా: వ్యాసం (కర్మ) అతని (కర్త) చేత రాయబడింది (క్రియ).

<u>సంశ్లిష్ట వాక్యాలు</u> : అసమాపక క్రియాయుక్త ఉపవాక్యాలు చేరిన సంపూర్ణ వాక్యాలు సంశ్లిష్ట వాక్యాలంటారు.

<u>క్త్వార్థక</u> అతను ఇంటికి <u>వెళ్ళి</u> నిద్ర పోయాడు.

<u>శత్రర్థకం</u> అతను కాఫీ <u>తాగుతూ</u> పేపరు చదువుతున్నాడు.

<u>అప్యర్థకం</u> అతను <u>వచ్చినా</u> ఫలితముండదు.

<u>చేదర్థకం</u> మా <u>ఇంటికొస్తే</u> ఇప్పిస్తాను.

<u>అసంభావిత సంభావనలు</u>

నువ్వు గంట క్రితం వచ్చి ఉంటే రైలు అందేది.

<u>సంయుక్త వాక్యం :</u>

1) ఒక ఉద్దేశ్యం అనేక విధేయాలు కలవి

<u>ఆమె</u> <u>మాటలాడి</u>, <u>తంపులాడి</u>.
ఉ వి వి

2) అనేక ఉద్దేశ్యాలు ఒక విధేయం గల వాక్యాలు.

<u>లలితా</u> <u>లావణ్యా</u> <u>కలిసి వచ్చారు</u>.
ఉ ఉ వి

3) అనేక ఉద్దేశ్యాలు అనేక విధేయాలు గల వాక్యాలు.

<u>రాముడూ</u> <u>సీతా</u> <u>మంచివాళ్ళు</u>, <u>మనసున్నవాళ్ళు</u>.
ఉ ఉ వి వి

నామాఖ్యానం (Noun predication)

~~ఏ వాక్యం లో ఏ విషయాన్ని గురించి చెబుతున్నామో~~ / ఒక వాక్యం ఏ విషయాన్ని గురించి చెబుతుందో అది ఉద్దేశ్యం [subject]. ఆ ఉద్దేశ్యాన్ని గురించి ఏమి చెప్పబడుతుందో దాన్ని విధేయం అంటారు. ఈ విధేయానికే మరో పేరు ఆఖ్యానం (Predication).

క్రియా రహిత వాక్యం లో ఉద్దేశ్య, విధేయాలు రెండూ నామపదబంధాలు గానే ఉంటాయి. అంటే ఆఖ్యానం నామపదబంధం గా ఉంటుంది - అందుకే దీన్ని నామాఖ్యానం అంటారు.

ఉద్దేశ్యం సాధారణంగా సర్వనామం గాని, విశేషనామం గాని, సర్వనామం విశేషణంగా ఉన్న నామం గాని కావొచ్చు. ఇక నామాఖ్యానం గా సిద్ధ నామం గాని, విశేషణాల నుండి నిష్పన్నమైన నామం గాని కావొచ్చు.

ఉదా: అతను నాగరాజు. (1)

విశేషనామం గల నామాఖ్యానం

మల్లిక డాక్టరు.

సామాన్య నామం గల నామాఖ్యానం

శ్రావస్తి తెలివైనది.

ప్రశ్న: మంచిది.

విశేషణం నుండి విస్పష్టమైన
నామాఖ్యానం.

ఉత్తమ మధ్యమపురుష సర్వనామాలు ఉద్దేశ్యాలుగా ఉన్నప్పుడు ఆఖ్యానం గా ఉన్న విధేయనామం ఆయా (2) పురుషలను బోధించే ప్రత్యయాల్ని గ్రహిస్తుంది.

	ఏకవచన	బహువచన
ఉత్తమ	ను, ని	ము, మ్, మి
మధ్యమ	వు, వి	

ఉదా: నేను చిత్రకారుడను — మేం భారతీయులం
నేను మనిషిని — మేము పదిమందిమి
మేము ఆడవాళ్లము
నువ్వు గాయకుడివి — మీరు స్త్రీలు
నువ్వు అందగత్తెవు — మీరు తమిళవాళ్లు

(3) నామాఖ్యానం నామవాక్యాల్లోనే గాక సంయుక్త వాక్యాల్లోనూ ఉండవచ్చు.

ఉదా: అతను పేదవాడయినా గుణవంతుడు.
ఎల్లమ్మ తెల్లనైనది అందమైనది.

విధేయంలో '(4) ఉండు' ధాతు నిష్పన్న క్రియారూపాల లోపం వల్ల కూడా క్రియారహిత వాక్యాలేర్పడతాయి అంటే నామాఖ్యానాలు ఏర్పడతాయి.

ఉదా: ఆమెకు ఒక పిల్ల ఎక్కువ
ఆయనకు ముగ్గురు పిల్లలు

వాడుక భాషా పరిణామం

లిఖిత ఆధారాల్లో ప్రతిఫలించినంతమేరకే వాడుక భాషా పరిణామాన్ని అధ్యయనం చేయగలం. కావ్యభాష కంటే శాసనభాష వాడుకభాష చేత అధికంగా ప్రభావితమైంది.

ప్రాఙ్నన్నయ యుగ శాసనాల్లో "ప్రవృత్తి"గా కనిపించిన పలు లక్షణాలకు కారణం శాసనభాష పై వాడుకభాషా ప్రభావమే.

ఉదా:

1) 'ఋ' కారాన్ని 'రి' గా ఉచ్చరించడం ఆనాడు జరిగేది. శాసనాల్లో దాన్ని 'రి' గా లిఖించడం వల్ల తెలుస్తోంది.

2) పదాది సంయుక్తాక్షరాల్లో 'ర' కారం లోపించడం నేటి వాడుక భాషలో కనపడుతోంది, ఇది ప్రాఙ్నన్నయ యుగం నాటికే మొదలైంది

ఉదా: అయ్యవోళులు , గాచ్చి , పోలమ , పూబి
(అయ్యవ్రోళులు) (గ్రాచ్చి) (ప్రోలమ్మ) (ప్రూబి)

3) ప్రాఙ్నన్నయ యుగ శాసనాల్లో సాధు శకట రేఫల మధ్య నియతోచ్చారణ భేదాలను పాటించకపోవడం వాడుకభాషా ప్రభావం వల్లనే

ఉదా: పెదవేంగి శాసనం లో 'చెఱ్ఱుఱువ'
'కల్లురాఱ్ఱురువ'

4) ప్రాఙ్నన్నయ యుగ శాసనాల్లో పదాది య కారం; ఎ, ఏ, ఇ, ఈ లతో కలిసిన వ కారం కనబడడం వాడుక భాష వల్లే.

ఉదా: ఎరుకలూరు, యలమ్మ
వకొట్టు , వుద్దిని

5) సంధి నియమాలు నియత కావ్యభాషా వ్యాకరణ సూత్రాలకి భిన్నంగా కన్పించడం వాడుక భాషా ప్రభావం చేతనే.

ఉదా: ఇ కారాంత పదానికి అచ్చు పరమైనప్పుడు అనిత్యత రావడం నేటి వాడుక భాషలో జరుగుతుంది, ఇది ప్రాచీనయుగ శాసనాల్లో ఉండా కన్పించడం నాటి వాడుక భాషా ప్రభావం చేతనే.

మన్నుగొన్న

6) ప్రాచీనయుగ శాసనాల్లో వాడుక భాషా ప్రభావం చేత వైరి సమాసాలు ఎక్కువగా కనపడుతాయి.

ఉదా: తలవిరి, వెంజామర

చామరగలుపు, దీపమాన్య

ప్రాచీనయుగానంతరం వాడుక భాషా శాసన భాషనే గాక కావ్యభాషని కూడ ప్రభావితం చేసింది.

1) పదాంత 'ము' వర్ణంలో ఉత్వ లోపం

ఉదా: బాణాపురం, ఆచంద్రతారకం

2) అల్పప్రాణాలు ఇచ్చి మహాప్రాణాలుగా ఉచ్చరింపబడేవని లేఖనాన్ని బట్టి ఊహించవచ్చు.

ఉదా: సంగ్రాంథి, పాంథిక, భండి, భెల్లగు, ఇరభై, అరభై

3) శ - స ల తారుమారవడం

శేయించిన, శేవలు

సిరస్సు, సుభగు, సివరాత్రి

4) తిక్కన, ప్రజ్ఞదేవరాయలు వాడిన థ-ధ ప్రాస ను ఆధారం ప్రజావ్యవహారమె కావచ్చు.

ఉదా: కావ్యాల్లో మన్మథ + రథ, సమర్థ, పృథివి మొ॥వి

మహమ్మదీయుల పాలన లో ధర్మాసనాలు, పట్టాలు, కైఫీయత్తుల మీద వాడుక భాషా ప్రభావం కలిగినా ఉంది. 17, 18 శతాబ్దాల్లోని చారిత్రక వచన కావ్యాల్లోనూ వాడుక భాషా ప్రభావం ప్రతిఫలించింది. ఈనాడు ప్రమాణ భాషగా పరిణమించిన వ్యావహారిక భాష క్రీ.శ. 16 వ శతాబ్దం నాటికే ఈ రూపం లోకి ఏర్పడింది అని చెప్పేందుకు ఆధారాలు యక్షగానాల్లో కనబడుతున్నాయి.

ప్రాచీనయుగ కాలం లో సంస్కృతం మిశ్రితంగా ప్రాకృతం కలిసి; మహమ్మదీయుల పాలన కాలంలో పర్షియన్-అరబిక్ పదాలు; ఆధునిక కాలం లో యూరోపియన్ భాషలు ముఖ్యంగా ఇంగ్లీషు వాడుక భాష ను ప్రభావితం చేసినట్లు ఆయా కాలాల్లోని కావ్యాల్లోని అన్యదేశ్యాలు చెబుతున్నాయి.

సాహిత్యానువాదము

"అర్థం చెడకుండా ఒక భాషా విషయాన్ని మరొక భాషలోనికి మార్చడాన్ని భాషాంతరీకరణం లేదా అనువాదం" అంటారని శామ్యూల్ జాన్సన్ అనే నిఘంటుకర్త వివరించాడు. సాహిత్య ప్రక్రియలైన కథ, కథానిక, నవలలు, కవిత్వం, కావ్యం మొ॥ వాటిని అనువదించటాన్ని "సాహిత్యానువాదం"గా పేర్కొనవచ్చు.

సాహిత్యానువాదంలో ప్రధానంగా (1) కవిత్వానువాదం, (2) వచనానువాదం గమనిస్తాము.

కవిత్వానువాదంలో 4 ముఖ్య అంశాలు ప్రాధాన్యం ఇవ్వాలి.

1) భావం: మూల కవిత్వంలోని భావానికి అనుగుణంగానే అనువాదం ఉండాలి. అర్థాన్యంగా అనువాదం ఉండరాదు.

2) శబ్దం: శబ్దానికి కవిత్వంలో ఉన్న ప్రాధాన్యం మరే ఇతర ప్రక్రియలోనూ ఉండదు. సాధారణంగా అనువాదం భాషలకు అనుగుణమైన శబ్దాలనే వాడతారు. అనువాదంలో మూలంలోని పదాలకు విలువ ఇవ్వక తప్పదు.

3) మానసిక స్థితి: మూలకవి తన కవిత్వంలో గూర్చిన మానసిక స్థితిని కూడా అనువాదకుడు ప్రతిబింబించాలి

4) **శైలి:** కవిత్వానువాదంలో శైలికి విశేష ప్రాధాన్యం ఉంది. మూలం లోని శైలిని లక్ష్యభాషలోనికి తీసుకు రావడానికి ప్రయత్నించాలి. శైలి అనేది కవి వ్యక్తిత్వం ఆలోచనల ప్రతిఫలనం కనుక శైలిని విస్మరించడం అంటే మూలకవిత్వాన్ని విస్మరించినట్లే.

ఛందోబద్ధ కవిత్వాన్ని ఛందోబద్ధంగానూ వచన కవిత్వాన్ని వచన కవిత్వంగానూ అనువదించడం మేలు. మూలంలోని భావాన్ని, శబ్దాలను బట్టి, పద్యాల పోకడను బట్టి లక్ష్యభాషలో ఛందస్సును నిర్ణయించుకోవాలి.

'సచ్చిదానందన్' అనే మలయాళ అనువాదకుడు చెప్పినట్లు రచయితలు అనువాదానికి సులభంగా లొంగే మూలాన్నే ఎన్నుకోవాలి, చేసిన అనువాదాన్ని బిగ్గరగా చదువుకోవాలి.

(1) కవిత్వాన్ని అనువదించడంలో శైలిని అనువదించడం చాలా కష్టం. ఉదాహరణకు

" పాల సముద్రమందు పవ్వళించినవాడు
గొల్లపల్లె పాలు కోరనేల ?
యెదుటివారి సొమ్ము యెంత తీపోకాని!
విశ్వదాభిరామ వినుర [redacted] వేమ ! "

ఈ వేమన పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించిన బ్రౌను దొర

He, Vishnu, that lays down in the sea of milk, why should he have wished for the milk of the shepherd's village? How sweet is the property of our neighbour?

వేమన పద్యాల్లోని సూటిదనం, స్ఫటికంలాంటి స్పష్టత, వ్యంగ్య సంపద, అన్నీ అనువాదంలో దిగాయి. బ్రౌన్ ఇంగ్లీషు శైలిని స్వచ్ఛమైన అనువాదమనొచ్చు. కొన్ని చోట్లు లోటుపాట్లు ఏమైతేనేం. వేమన spirit కు తగిన వాడిన పదాలకు బ్రౌన్ ప్రాధాన్యమిచ్చాడు. అందుకే ఈ అనువాదాలు శ్రేష్ఠతను పొందాయి. బ్రౌన్ elegant గా అనువదించడం కష్టం కాదు అంటే వేమన శైలిని అనుకరించడం కష్టమన్నది భావన. సరళమైన అనువాదంలో శైలి పునఃసృష్టి కష్టమని బ్రౌన్ అంగీకరించాడు.

మూలాన్ని యథాతథంగా తీసుకుని చేసిన

(2) స్వతంత్ర రచన కు ఉదాహరణగా బూదరాజు రాధాకృష్ణ గారు(x) ఉమర్ ఖయ్యాం రుబాయీలను (ఫిట్జెరాల్డ్ ఇంగ్లీషులోకి అనువదించినవి) పేర్కొన్నారు. విశ్లేషిస్తూ

ఫిట్జెరాల్డ్ చే ఇంగ్లీషు లోకి అనువదించబడ్డ

లోయగా లోని ఇంగ్లీషు సంస్కరణలోని భావప్రకటనను

అనువాదకుడు పన్నెండో శతాబ్దం నాటి ముస్లిం పాలకవర్గానికి

మలచాడు. మూలం లోని లోతైన అనువాదంలో

స్పష్టాకారం లభించింది.

సాంస్కృతికానువాదంలో ద్వితీయానువాదాలు (3)

కూడా సాధారణమే. మూల భాష గ్రంథాన్ని నేరుగా చేసిన అనువాదాలు ప్రాథమిక అనువాదాలు. కాని మూలభాష గ్రంథాన్ని (రష్యన్) ఇంగ్లీషు లోకి అనువదించారు. దాన్ని (ఆ ఇంగ్లీషు గ్రంథ ఆధారంగా) తెలుగు లోకి అనువదించినట్లయితే ఆ పద్ధతి ని ద్వితీయానువాదము అంటారు. ద్వితీయానువాదం ద్వారా మూలానికి వారి దగ్గరి మాట అస్పష్టంగా అధికంగా ఉంటుంది.

మూలం లోని కవిత్వాన్ని అనువదించేటప్పుడు

'మూలం లోని ఎంతటి నిగూఢ అర్థమైనా లక్ష్య భాషలోకి తీసుకురావచ్చుగాని మూలరచన లోని శబ్ద సౌందర్యాన్ని (4) లక్ష్య భాషలోకి పట్టుకురావడం కష్టం. ~~[illegible]~~

ఉదాహరణకు శ్రీశ్రీ "ఒక రాత్రి" లోని

W's example [illegible]

"గగన మంటాలింది
పొగలాగ క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను!
ఆకాశపు టెడారి
అంతటా, అరచి!

ఈ రేయి తీరింది
ఇసుక తుపాను!"

దీనికి (శ్రీశ్రీ) సొంత అనువాదం

"Sadly the moonlight
saddles the night,
mystic fantastic
gives me a fright.
The sky is a desert
so lurid so vast,
the moonlight a sandstorm
Grills me aghast."

ఈ అనువాదం ఎంతబాగున్నా ఇందులో 'బహుళపంచమి' రాలేదు, తెలుగులో ఉన్న lyricism ఇంగ్లీషులో సరిగ్గా రాలేదు.

"అయిగిరి నందిని నందిత మోదిని విశ్వవినోదిని నందనుతే
- - - -
జయ జయహే మహిషాసుర మర్దిని రమ్యకపర్దిని శైలసుతే"

అనే శంకరాచార్యుల స్తోత్రం / స్తు(తి)గీతం లాంటి లయ, శబ్ద సుభగత్వం ఇతర భాషల్లో మనం ఊహించలేం.

ఇదేవిధంగా (మనుచరిత్ర లోని ' అటజని గాంచె భూమిసురుడంబర ... " అనే పద్యాన్ని ఎంతటి గొప్ప భాషలో తర్జుమాచేసినా అనుస్వనం చేయటం కష్టం. 'అభంగ తరంగ మృదంగ' అనే శ్రీశ్రీ పాటను అనువాదకుడు ఇంగ్లీషులోకి తెస్తూ చేసినా ఏమాత్రం పదస్ఫూర్తి చేయలేడు. అందుకే

అనువాదాలన్నింటా కవిత్వానువాదం అత్యంత కష్టమైన పని.

వచన సాహిత్యానువాదాలు:

రచయితలు వచన సాహిత్యంలో మానవుల అనుభూతులను, భావాలను ఉద్వేగాలను చిత్రీకరిస్తారు. అందువల్ల భాషలో అభిప్రాయ ప్రకటనతో పాటే ఉద్వేగ ప్రకటన కూడా ఉంటుంది. దీని బట్టి పదాలకు నుడికారాలకు అర్థచ్ఛాయలు, అర్థ విస్తృతులు వ్యంగ్య ప్రయోగాలు ఉంటాయి. అనువాదంలో ఈ అర్థచ్ఛాయలను లక్ష్యభాష నుడికారాల్లోకి తీసుకురావలసి ఉంటుంది. అనువాదం మూలం ఏ కాలానికి చెందిందో ఆ కాలం నాటి రచనలాగే ఉండాలంటారు. ఇది సిద్ధాంతరీత్యా సమంజసమేమో గాని ఆచరణ రీత్యా అసాధ్యం. అందువలన ఏ అనువాదమైనా అది వెలువడిన కాలం నాటి రచనలాగే ఉంటుంది.

కథలను, నవలలను, నాటకాలను మూలభాష నుండి అనువదిస్తున్నప్పుడు తెలుగు వాతావరణానికి అనుగుణమైన మార్పులెన్నింటినో అనువాదకుడు చేస్తూ ఉంటాడు. ఇది అవసరం కూడా. ఇలాకాక మూలభాషా వాక్యాలలోని పదక్రమాన్ని మాతృభాషా పదక్రమంలోకి దిగుమతి చేయటం ద్వారా అనువాదానికి చదివించే గుణం ఎక్కువ పాళ్ళు పోతుంది. అందుకే తెలుగులో లేనటువంటి విలువల పాత్రల పేర్లను, స్థలాల పేర్లను, వివాహ సంప్రదాయాలకి

సంబంధించిన సందర్భాలను మారుస్తారు. "The Cherry Orchard" అనే నాటకం (?) 'సంపెంగతోట' అనే పేరుతో అనువదించాడు. మూలంలోని రష్యన్ పేర్లని తెలుగు పేర్లగా మార్చాడు. ఈ అనువాదమెలా సాగింది.

'One day he met a wiseman'

"ఓ సుప్రభాతాన అతనొకానొక పెద్దమనిషి ఎదురయ్యాడు. ఆయనగారు బాగా తెలిసినవాడని మేధావి అని అందరూ అనుకుంటారు."

ఇట్టి స్వేచ్ఛానువాదం సాంకేతికానువాదానికి అనుకూలమైంది.

కావ్యంలో పోలిస్తే మూల వచనాలని "శైలి"ని (4) అనువదించడం సాపేక్షంగా తేలికే అని చెప్పవచ్చు.

ఛార్లెస్ డికెన్స్ రాసిన "A tale of two cities" నవల మొదటి పేరాగ్రాఫ్‌లో ఆనాటి వైరుధ్యాలని పాత్రల ద్వారా స్పష్టంగా తెలియజేశాడు. తెన్నేటి సూరి ఆ వాక్యాల్ని అర్థగాంభీర్యం, శైలీ సౌందర్యం శిల్ప చాతుర్యం చెడకుండా అనువదించాడు. (18 వ శతాబ్దం చివరి భాగంలోని ఫ్రాన్స్ దర్పణం)

"It was the best of times, it was the worst of times, it was the age of wisdom, it was the age of foolishness"

"అది ఒక వైభవోజ్జ్వల మహాయుగం - వల్లకాటి అధ్వాన్నయుగం
వెల్లివిరిసిన విజ్ఞానం - వెర్రితలలు వేసిన అజ్ఞానం"

కథానికలు, నవలలు అనువదించేటప్పుడు

(5)

తెలుగు / లక్ష్యభాషా నుడికారానికి ప్రాధాన్యమివ్వాలి. రచయిత కథనం లో కూడా తెలుగు నుడికారం ఉండాలి.

"నేను ఆయనకేసి చూడ్లేదు కాని నా పక్కన ఆయన ఉనికిని అనుభవించాను."

ఈ అనువాదం నుడికారానికి దూరమైనది. (x)

"నేను ఆయనకేసి చూడ్లేదు, కాని నా పక్కన ఆయన ఉన్నట్లు గమనించాను" అన్నది తెలుగు (నుడికారయుక్తంగా ఉంటుంది.) నుడికారం తో నిండి ఉంటుంది.

సాహిత్యాన్ని అనువాదం చేసేటప్పుడు ఈ విషయాలన్నీ గమనించి అనువదించాలి. అప్పుడే అనువాదానికి ఆదరణ లభిస్తుంది. అనువాద పరమార్థం నెరవేరుతుంది.

(x) 'నేను నా పక్కన ఆయన ఉనికిని అనుభవించాను' అని ఏ తెలుగు పాత్రయినా అంటుందా? 'ఉనికిని అనుభవించాను' అని ఎందుకు అనవలసి వచ్చింది? ఇంగ్లీషులో బహుశా "I felt his presence beside me" అన్న వాక్యమేదో ఉండి ఉంటుంది. దానికి మక్కీ కి మక్కీ అనువాదం చేసినట్లుంది ఈ రచయిత.

వచన సాహిత్యానువాదం లో సాంస్కృతిక సమస్యలు ఎదురవ్వచ్చు. ఉదాహరణకు మల్లాది రామకృష్ణ శాస్త్రి వచనం

" మద్దిన టీస్థావేల వారు వకీళ్లు- వారి సరాజావలోని. మనిషి బాలగంధర్వులాగున్నాడు. శకుంతల జన్మ వృత్తాంతం ఎటువంటి ------- అర్థ త్రిభంగిగా ఉపవిష్టుడైనాడు. లేచి రివాజు ప్రకారం నడుముకి ఉత్తరీయం చుట్టుకొని గోత్ర ప్రవర వల్లించి నవరత్నగాంధిని పాదాభివందనం చేశాడు. - - - - ఆయన కిరగా నవ్వి మూర్థవ పెట్టి దుర్యోధనుడి గొంతుపెట్టి - - - "

ఈ చిన్న పేరాగ్రాఫు లోనే సాంస్కృతిక సమస్యలు ఎదురవుతున్నాయి. బాలగంధర్వం, శకుంతల, నవరత్నగాంధి పాదాభివందనం మొ॥ వాటి పాదపీఠికలు (foot notes) లేకుండా అనువదించడం సాధ్యం కాదు. ఈ దృష్ట్యా వచన సాహిత్యానువాదము ఏ మాత్రం సులువు కాదని తెలుస్తుంది.

సాహిత్య - సాహిత్యేతర అనువాదము

✓ సాహిత్యానువాదాలు	✓ సాహిత్యేతర అనువాదాలు
1) వర్ణన కి ప్రాధాన్యత ఉంటుంది.	వర్ణన కు ప్రాధాన్యత లేదు. Concept విషయాలకి ప్రాధాన్యత ఉంటుంది.
2) సాంస్కృతిక సమస్యలు ఎక్కువ.	తక్కువ.
3) భాషా పరమైన సమస్యలు అధికం.	తక్కువ.
4) ఇందులో రెండు భాషల మీద పట్టు ఉండాలి.	ఇందులో భాషల మీద పట్టుతో పాటు గా సంబంధిత శాస్త్రం పై పట్టు ఉండాలి.
5) ఇందులో నుడికారపు సమస్యలు అధికం.	ఇవి అంతగా లేదా అసలు ఉండవు.
6) ఇది అనువదించడం కష్టం.	ఇది తులనాత్మకంగా తేలికైన అనువాదాలు.
7) ఇందులో మాండలికాలు, నుడికారాలు, జాతీయాలు, సామెతలు, యాసలు, శ్లేషలు, కవి సమయాలు ఉంటాయి. వాటిని మూలభాష నుంచి లక్ష్యభాషలోకి అనువదించడం చాలా కష్టం.	ఇటువంటి ఇబ్బందులు ఉండవు.
8) నిర్దిష్టత ముఖ్యంగా అవసరమౌతుంది.	మూలభావాన్ని అనువదించగలిగితే చాలు.

9) శైలి, శబ్ద సౌందర్యం సాధించబడుతుందో అనువాదం సాగాలి.	అలాంటి నిబంధనలు ఇక్కడ ఉండవు.
10) అనువాదకుడికి లక్ష్యభాషలో కొత్తగా సృజనాత్మకత అవసరం.	సృజనాత్మకత అవసరం అంతగా ఉండదు.

సాంకేతిక రంగంలో కనబరిచే అనువాద విధానం, శాస్త్రీయ పదజాలాన్ని అనువదించే విధానం సాంకేతికంగా భిన్న రూపాలలో కనిపిస్తాయి. సాంకేతికానువాదం విషయంలో మూల రచయిత ఏ విధంగా చెప్పాడో దానిని అనువాదకులు గ్రహించి స్వీయభాష కి నుడికార పద్ధతిలో అనువదించినప్పుడే ఆ అనువాదం, సఫలీకృతం అవుతుంది. తమిళ, కన్నడ మలయాళ, హిందీ మొ॥ భారతీయ భాషల నుండి తెలుగులోకి అనువాదం చేసే రచయితలు అనేక మంది ఉన్నారు. సామాన్యంగా వీరందరూ కథానువాదాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పవచ్చు.

తెలుగు భాషలో అనువాదకుల లోటు ఉందని సాంకేతిక వేత్తలు పేర్కొంటారు. ప్రపంచంలో నలుమూలలా సాంకేతికం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నదో చాలా సమగ్రంగా దానిని తెలుగు ఇంట ముంగిళ్లలో తెలుపవచ్చినప్పుడే తెలుగు వారికి ప్రపంచ వాణిజ్య విషయం అర్థమవుతుంది. కేంద్ర ప్రభుత్వం భారతదేశ భాషలలో ఉన్న ప్రభుత్వ పుస్తకాలను స్వీయ భాష నుండి లక్ష్యభాషలోకి అనువాదం చేయిస్తున్నారు.

అందుకే ఈ అనువాద విధానంలో స్వతంత్రత ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అనువాదకుడికి లక్ష్యభాషలోను, మూలభాషలోను సమగ్రమైన పాండిత్యం ఉన్నప్పుడు స్వీయ భావాలు కలిపినా సాంకేతికత తెలిసి ఉన్నప్పుడు అనువాదం ఉన్నత శైలిలో ఉంటుంది. అలా కాకపోతే అనువాదకుడు స్వతంత్రంగా భావ నిర్ణయాలు చేసినా మూలంలోని పుస్తకం చదవబడదు. ఉదాహరణకు ఆంగ్ల భాషలోని 'పునర్జన్మ' అనే పుస్తకం 'పునర్జన్మ' గా డా. [illegible] వారు అనువదించారు. ఈ అనువాదం స్వతంత్రంగా ఉంది.

'Roots' అనే ఆంగ్ల నవలను సహవాసి అనువదించారు. ఈ [illegible] జాగ్రత్తగా పరిశీలిస్తే 'Roots' నవలను మూడు తరాల కథగా అనువదించిన సహవాసి అనువాదం చక్కగా ఉంటుంది. ఈ కథ తెలుగు కథాశిల్పాన్ని పోలి ఉంటుంది.

ఈ ఉదాహరణను బట్టి స్వేచ్ఛానువాదం ఎంత క్లిష్టతరమైనదో గ్రహించవచ్చు.

Read underlines & points

సాహిత్యేతర అనువాదము

"అర్థం చెడకుండా ఒక భాషలో విషయాన్ని మరొక భాషలోకి మార్చడాన్ని భాషాంతరీకరణము లేదా అనువాదము" అని శామ్యూల్ జాన్సన్ అనే నిఘంటుకర్త / నైఘంటికుడు నిర్వచించాడు. ఏదేని ఒక శాస్త్రానికి చెందినవి, నిత్య వార్తలను, ప్రభుత్వ వ్యవహార పత్రాలను, ఉత్తర్వులను మొ॥ వాటిని అనువదించడాన్ని సాహిత్యేతర అనువాదము అని చెప్పవచ్చు. సాహిత్యం కాకుండా వేరే దేనిని అనువదించినా అది సాహిత్యేతర అనువాదమే.

విజ్ఞాన శాస్త్రానికి, సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన భాష ఒక విధంగా ప్రత్యేకమైన పరిభాష. ఆయా రంగాలకు మాత్రమే పరిమితమైన పరిభాష. సాంకేతిక అనువాదానికి / దీనిని అనువదించడానికి అనువాదకునికి 2 భాషల మీద పట్టుతో పాటు ఆయా విజ్ఞాన,

(1) సాంకేతిక శాస్త్రాలలో తగిన పరిచయం ఉండాలి.

ఉదా:

ఇంగ్లీషు	తెలుగు
Pseudopodia	మిథ్యాపాదములు
Nucleus	కేంద్రకము
Atomic war	అణుయుద్ధము
Sub-marine	జలాంతర్గామి
White Paper	శ్వేతపత్రం.

సాహిత్యేతర అనువాదంలో ముఖ్యంగా పరిభాషా కల్పన అనేది చాలా ప్రముఖమైనది. ఒక

నిర్దిష్ట కళలో, శాస్త్రంలో, వృత్తిలో ప్రత్యేకించి గానీ, విలక్షణంగా గానీ సంబంధించిన ఒక వస్తువును ఒక భావాన్ని పేర్కొనే భాషా రూపాల సమూహాన్ని 'పారిభాషిక పదాలు' అనవచ్చు. వీటిని అనువదించటం అసాధ్యం కాకపోయినా కష్టం లాంటి అభిప్రాయం ఉన్న వారు ఉన్నారు. కొందరు విద్వాంసులు ఏ ఒక్క భాష

(2) లోనూ తనకు చెందని లేదా కొత్తదైన భావానికి చెప్పేన పదం ఉండదు కాబట్టి పారిభాషిక పదాలను అనువదించటం క్లేశదాయకం అని కొన్ని (ప)యోగాన్ని ఆదానం ద్వారా సాధించవచ్చని కొందరు భావిస్తారు. అయితే "కొత్త భావాన్ని మాత్రమే" ఆదానం చేసుకొని స్వీకర్త భాషలోని (దేశీయ) శబ్దం అనే కొత్త భావాలను పేర్కొనటం సహజమైన, ప్రాకరణీయకమైన పద్ధతి, అని మరికొందరంటారు.

'తెలుగు అకాడమి' ఈ పారిభాషిక పదాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించింది.

ఉదా: (1) యథాతథ అనువాదం ద్వారా

Hydrogen – ఉదజని

Pseudopodia – మిథ్యాపాదములు

Income Tax – ఆదాయపు పన్ను

(2) పూర్వాం లక్షణమున్న పదంతో అనువాదం చేయుటలు

All India Radio – ఆకాశవాణి

Television – దూరదర్శన్

Telegraph – దూరవాణి

(3) లిప్యంతరీకరణాల ద్వారా

Radio - రేడియో

Road - రోడ్డు

Current - కరెంటు

(4) పాక్షిక అనువాదాల ద్వారా

Limph glands - లింఫ్ గ్రంథులు

Jet Plane - జెట్ విమానాలు.

సమాచారానువాదాలు: సమాచారంలో భాగా వార్తలను, అధికార వేదికలను, ఇతర పరిపాలనాపరమైన పత్రాలను, ఉత్తర్వులను మొ॥ అనువదించటం. ముఖ్యంగా వార్తాపత్రికలలోనూ, ప్రభుత్వం అన్నింటా జారీ చేసిన ప్రకటనలను అనువదించడం జరుగుతూ వస్తుంది.

(3) దినపత్రికల్లో స్థలాభావం, ఎక్కువ వార్తలకు చోటు ఇవ్వాల్సిన అవసరం, పాఠకులు ప్రాథమిక విద్య పూర్తి చేసినవారే కావటం వగైరా కారణాల వలన అనువాదాలో పాటించాల్సిన సూత్రాలు భిన్నమైనవిగా ఉంటాయి. దినపత్రికలలో అనువాద విషయంలో 1) పఠనీయత 2) ప్రాధాన్యం 3) సంక్షిప్తత 4) స్పష్టత అనే నాలుగంశాలు తప్పక అనుసరించాలి.

సంక్షిప్తానువాదం ప్రభావంగా ఉండాలి. (4)

అంతేకాని పత్రికల్లో అనువాదం శాస్త్ర ప్రామాణికంగా ఉండరాదు.

ఉదా: "The President was not in agreement with Mr. Deve Gouda's assumption that the

withdrawal of the congress(I) support had not created a new situation".

దీని : " కాంగ్రెస్ (ఐ) మద్దతు ఉపసంహారణం వలన కొత్త పరిస్థితి యేదీ ఉత్పన్నం కాలేదు అని దేవెగౌడ భావం అని రాష్ట్రపతి వ్యక్తీకరించలేదు."

దీనినే మరోవిధంగా తర్జుమా చేస్తే..

" కాంగ్రెస్ (ఐ) మద్దతు ఉపసంహారణం వలన తన ప్రభుత్వం పడిపోయే పరిస్థితి ఏదీ ఉత్పన్నం కాలేదు అని దేవెగౌడ అభిప్రాయంలో భావం అని రాష్ట్రపతి వ్యక్తీకరించలేదు"

సగటు పాఠకుడు క్లిష్టత లేకుండా స్పష్టంగా అర్థం చేసుకునేందుకు ఈ పరిమితమైన వ్యాఖ్యానాత్మక ధోరణి పత్రికారంగ అనువాదంలో ఇందులో మొదటి అనువాదం నిర్దిష్టంగా ఉంది. సమంజసనీయమే.

రెండో అనువాదం కొంత వ్యాఖ్యానాత్మకంగా ఉంది. నిర్దిష్టతకు సాంకేతికాలకు ఇచ్చినంత ప్రాధాన్యత దినపత్రికల అనువాదంలో ఇవ్వకపోయినా పర్వాలేదు. మూల భావానికి దగ్గరగా ఉంటే చాలు.

కంపెనీల బులెటిన్లు, ప్రకటనలు, సాంకేతిక వాణిజ్య సమాచారాన్ని సాంకేతిక కంప్యూటర్ల ద్వారా యంత్రానువాదం చేయవచ్చు. అయితే వార్తలను ఎడిట్ చేయడంలోను సాంకేతికాన్ని అనువదించడంలోను కంప్యూటర్ లు చాలా తేడాలొస్తాయి. ఏమైనా యంత్రానువాదం ద్వారా సాంకేతికేతర అనువాదాన్ని తులనాత్మకంగా చూసినప్పుడు ఎక్కువగా సాధించవచ్చు.

ప్రమాణ భాష ఏర్పడటానికి గల సమస్యలు:

"ఒక భాషకు అనేక మాండలికాలున్నప్పుడు ఒక మాండలికాన్ని చారిత్రక నిబద్ధత వల్లనో, ప్రామాణికత వల్లనో గాని ఉన్నతమైనటువంటి ఒకానొక భాషా వ్యవహారాన్ని పఠన పాఠనాలకు, ప్రసార సాధనాల్లోనూ ఉపయోగించే విధానాన్ని ప్రమాణ భాష అంటారు." ఈ ప్రమాణ భాష ఆ భాషా వ్యవహర్తలలో అధికుల ఆమోదం పొంది, అందరికీ అర్థమయ్యేలా ఉంటుంది.

అయితే ఈ ప్రమాణ భాష ఏర్పడటంలో పలు సమస్యలు తలెత్తుతాయి. తెలుగులో ప్రమాణ భాషకు గల సమస్యల్ని క్రింది విధంగా చెప్పవచ్చు.

1) తమిళంలో గ్రాంథిక భాషకు, నిత్య వ్యవహారానికి చాలా భేదాలు కనిపిస్తాయి. గ్రాంథిక భాష తమిళ విద్వాంసులందరికీ ఆమోదయోగ్యమైనందున ఆ గ్రాంథిక భాష లేదా / ప్రాచీన భాషయే వారికి ప్రమాణ భాష అయ్యింది.

అయితే తెలుగులో గ్రాంథిక వ్యవహారాన్ని ఆధారంగా చేసుకొని ప్రమాణభాష నిర్ణయించాలి అంటే సమస్య ఎదురౌతుంది. తెలుగు భాష కావ్య పరంగా / గ్రాంథికంగా కూడా ఒక కాలానికి మరో కాలానికి మార్పు చెందుతూ వచ్చింది. అందువల్ల ఏ యుగాన్ని ఆధారం చేసుకొని భాషను ప్రామాణీకరించవలెనో తెలియకున్నది.

ఉదా: నన్నయ కాలం నాడు చెప్పు భాష కనిపించుచున్నది తర్వాతి కాలంలో స్పష్టతరంగా మారిపోయింది.

వాడు + చెప్పె = వాడు సెప్పె

దాని + చక్కదనము = దాని సక్కదనము

కన్నడ భాషలో గసడదవాదేశ సంధి నిత్యంగా కన్పడుతుంది. తెలుగు భాషలో 'స' కారం వాడటం అప్రామాణికము.

అట్లే గ్రాంథికంలోని 'వచ్చుచున్నాను', 'వెంటాడాలను' వంటి పాత మాటలకు బదులు ఉండే నవీన భాషలో ఆ రూపాలకు భిన్నమైన రూపాలు కన్పిస్తున్నారు. / కన్పిస్తున్నాయి.

ప్రాచీన తెలుగులో సంస్కృత పదాలు తత్సమ, తద్భవ రూపాల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటే నవీన కాలంలో ఆ పదాల వాడుక తగ్గింది.

కాబట్టి తెలుగులో ప్రాచీన భాషను ప్రమాణ భాషగా తీసుకొన లేము.

2) కన్నడంలో మైసూరు, బెంగాలులో కలకత్తా, ఆధునిక మరాఠీకి పూనా ప్రాంత వ్యవహారాలు ప్రమాణ భాషగా ఏర్పడ్డాయి.

అయితే తెలుగు వారికి మాత్రం ఇటువంటి స్థిర రాజధానీ నగరాలు లేవు. తెలుగు ప్రాంతం కాలక్రమంలో విజయనగరం, కొండవీడు, నెల్లూరు, రాజమహేంద్రవరం, అద్దంకి, చంద్రగిరి, వరంగల్లు వంటి అనేక ప్రాంతాలు రాజధానులుగా వెలసిల్లాయి. అటువంటప్పుడు ఏ ప్రాంత భాష ప్రామాణిక భాషగా తీసుకోవలెనో నిర్ధారణం కాదు.

3) శిష్ట వ్యవహారాన్ని ప్రమాణ భాషగా అంగీకరించడంలో కూడా ఇబ్బందులున్నాయి. ఒక ప్రాంతంలో శిష్టవ్యవహారం మరొక ప్రాంతంలో శిష్టేతరం కావచ్చు.

ఉదా: రాయలసీమ శిష్టవ్యవహారం లో 'వస్తా', 'పోతా' మొ॥ తత్రత్యక రూపాలు కోస్తా జిల్లాల వాడుకలో 'అశిష్ట వరకం' వాడుక గా పరిగణించ బడతాయి.

'వచ్చినాడు' మొ॥ రాయలసీమ శిష్టరూపాలు కళింగ మండలంలో గ్రామీణ వ్యవహారంలో వినిపిస్తాయి.

4) ఉత్తమ రచనల ద్వారా మాండలిక పదాలు ప్రమాణ భాషలో చేరతాయి. ఇవి శిష్టుల, శిష్టేతరుల అన్న భేదం లేనివైపోతాయి. దీని ద్వారా ఎప్పటికప్పుడు కొత్త మాండలిక పదాలు ప్రమాణ భాషలో చేరుతుంటాయి.

ఉదా: సొరకాయ - ఆనపకాయ
బొగట్టా - సంగతి
చెక్క - వక్క ఇలాంటి వన్నీ ప్రమాణ భాషలో చేరాయి.

5) వృత్తి పదాలు చాలా వరకు దేశ్యాలు; వివిధ వృత్తుల-నాశ్రయించి బతికే జానపదుల వ్యవహారంలోనివే ఉంటాయి. ఇవి ప్రమాణ భాష లో చేరుతుండటం తో సాధారణీకరణం సులభం గాక సమస్యగా పరిణమిస్తుంది.

ఉదా: నాగలి, గొర్రు, గుంటక, గొడ్డలి, మడి మొ॥

6) ఒక లక్షణమే కొన్ని మాటల్లో శిష్టవ్యవహారం కావచ్చు./ శిష్టవ్యవహార ధర్మం కావచ్చు. మరికొన్ని మాటల్లో శిష్టేతర ధర్మం కావచ్చు. అలాంటప్పుడు ఏది ప్రమాణ

భాషగా స్వీకరించాలన్న సలహా ఏర్పడుతుంది.

ఉదా: వ కార లోపం 'వెళ్ళాడు', 'వేశాడు' శబ్దాల్లో శిష్టుల్లోనూ ఉంది. ఉదా: వాడెళ్ళాడు, పడేశాడు

కాని

ఇతర శబ్దాల్లో వస్తే శిష్టేతర భాషాలక్షణమౌతుంది

ఉదా: వాడు యేదికి (వేదికి) ఎక్కుతాడు

అలాగే

'కురవదు', 'కలవదు' శిష్టం, శిష్టేతరం కూడా.

కాని 'తెలవదు' శిష్టేతరుల వాడుక.

ప్రమాణ - అప్రమాణ భాషా రూపాలు

అంతటికీ సంబంధించింది. ప్రతి ప్రాంతం లోని శిష్ట వ్యవహారమంతా ప్రమాణం కాదు, కాని ప్రమాణ భాషలో చేరినది ఏ మండలం లోనూ అశిష్ట వ్యవహారమై ఉండదు. అనుకరణ ఏ విధంగా జరుగుతున్నదన్న దాన్ని బట్టి ఏది ప్రమాణమో ఏది అప్రమాణమో గుర్తిస్తారు.

ఉదా: శిష్టుల్లోనే 'అట్లా' ప్రయోగం తగ్గి 'అలా' ప్రయోగం పెరుగుతున్నది.

సాగుబడి ప్రాంతమై, ప్రాచీన కాలం నుండి విద్యావంతులకు నిలయమై అన్ని రంగాల్లో ముందున్నట్టి "మధ్యాంధ్ర' శిష్టుల వ్యవహార భాష" ను నేడు మనం ప్రామాణిక / ప్రమాణ భాషగా పరిగణిస్తున్నారు.

అనువాదము ఎట్లు చేయుట అభిలషణీయము?

“మూల భాషలోని సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకొని లక్ష్య భాషలోని సిద్ధాంతానికి అనుగుణంగా మూల భాషలోని ఆలోచనలనూ, భావాలనూ వెల్లడించడమే అనువాదము,” అని "సాంకేతికానువాదము - ఒక పరిశీలన" అనే గ్రంథంలో భార్గవ రావు నిర్వచించారు.

అనువాదకుడు ఒక వారధి వంటివాడు. సాంకేతికానువాదంలో ఈ వారధి చాలా పటిష్ఠంగా ఉండాలి. లేని పక్షంలో పాఠకుడు వేరొక ప్రాంత / భాషా సాంకేతికంలోకి ప్రవేశించలేడు. అనువాదకుడు స్వతంత్రంగా రచన చేయటం లేదు గనక, మూల రచనకి మరీ దూరంగా పోవటం చెయ్యకూడదు. అలాగని మూలాన్ని మక్కీలుగా అనువదించి చెప్పటం మంచిది కాదు. ఈ పద్ధతులు ఏవైనా అనువాదంలో కూడనివే. అయితే సాంకేతికానువాదాలు చేసేటప్పుడు మరింత మెలకువ అవసరం. మూల రచయిత హృదయాన్ని పాఠకుల మనస్సులో విస్తృతం చేయటం అనే బాధ్యత అనువాదకుని మీదే ఉంటుంది.

(అయితే) అనువాదకుడికి సొంత భావాలూ శైలి తప్పదు. అనవసర అభిరుచులూ ఉంటాయి. వీటి ప్రభావం అనువాదంలో ఎంతో కొంతైనా కనిపిస్తుంది.

మూల రచయితల లాగే ఏకీభవించని భావాలను వదలవచ్చు. లేదా మార్చవచ్చు లేదా లూకిగా చెప్పి వదిలేయవచ్చు. అందువలననే ఏ వ్యక్తి చేసిన అనువాదమైనా మూలానికి దగ్గరగా ఉంటుందేమో గానీ యథాతథంగా సరిపోయేటట్లుగా ఉండదు. అందుకే అనువాదకుడు సాధ్యమైనంత వరకు మూలాన్ని అనుసరించాలి. అనువాదానికి సంబంధించిన]

అనువాదానికి సంబంధించిన పాశ్చాత్య సిద్ధాంతాలు చాలా ఉన్నాయి. '<u>థియోడర్ సేవరీ</u>' సిద్ధాంతం ప్రకారం విధేయత, మూలాభాసత్వం, లక్ష్యం, సమకాలీనత్వం అనే భాగాలుంటాయి.

(1) అలెగ్జాండర్ టైట్లర్, పోస్ట్ గార్లు చెప్పినట్లు గెథె (Goethe) వివరణ సరిపోయేటట్లుగా ఉంది–

"There are two great maxims of translation : either turn the foreign author into a native author or introduce the reader to go out to the author's foreignness foreignness."

తెలుగు సాహిత్యాన్ని పరిశీలిస్తే తెలుగు కవిత్వం అనువాదం తోనే ఆరంభమయ్యింది. నన్నయ తెలుగులో అనువాదానికి మార్గం వేశాడు. ~~శ్రీ~~ శ్రీనాథుడు తన

(2) శృంగార నైషధం లో "శబ్దంబు ననుసరించియు, నభిప్రాయంబు గుర్తించియు, భావంబు పల్లవించియు, రసంబు పోషించియు, అలంకారంబు భావించియు, ఔచిత్యంబు వదలకయు, అనౌచిత్యంబు పరిహరించియు" అని కవిత్వ అనువాద మూల్య సాహిత్యానికి మూల్యలక్షణాలను పేర్కొన్నాడు.

ఆధునిక కాలం లో అనువాదం మీద అనేక రచనలు వెలువడ్డాయి. "అనువాద సమస్యలు" లో రాచమల్లు రామచంద్రారెడ్డి, ఇంకా భార్గవరావు మొ॥ వారు చెప్పిన వాటిలో అనువాద రచన లో గమనించవలసిన అంశాలు ఇవి.

1) సంస్కృతి పరంగాను, భాషా పరంగాను తేడా లేని పరంగాను సాన్నిహిత్యం ఉన్న భాషలని అనువాదానికి ఎన్నుకోవటం సులభంగా ఉంటుంది.

2) మూలంలో ఉన్న రచనలు అనువాదానికి అంతగా లొంగవు.

3) కొన్ని పదాలను యథాతథంగా 'లిప్యంతరీకరణ' చెయ్యాలి. లేదా అనుసృజన చెయ్యాలి.

4) మూలభాష లోని ఉచ్చారణ, ధ్వనులు పట్ల అవగాహన కలిగి ఉండాలి.

5) వీలైనంత వరకూ అనువాదానికి మూల రచనే ఎన్నుకోవాలి.

ఇతర భాషలలోకి అనువదించిన వాటి ఆధారంగా అనువదిస్తే మూలానికి మరింత దూరమయ్యే ప్రమాదం ఉంటుంది.

6) అనువాదం పునఃసృష్టి కాని మక్కీ కాకూడదు.

7) అనువాద రచనలో భాష సరళంగా, భావం స్పష్టంగా ఉండాలి.

8) అరకొర భాషాజ్ఞానంతో అనువాదానికి పూనుకోకూడదు. రెండు భాషల్లోనూ మంచి భాషా పరిజ్ఞానమంత జ్ఞానం ఉండాలి.

9) మూల భాష వ్యాకరణాలను, సంస్కృతిని, చరిత్రని అధ్యయనం చేసుకోవాలి.

10) మూల భాషలోని వాక్య నిర్మాణం భిన్నంగా ఉంటుంది. ఒక్కొక్కసారి సుదీర్ఘంగా ఉంటుంది. మూడు నాలుగు వాక్యాలు కలిపి ఏకవాక్యంగా ఉండవచ్చు. అప్పుడు లక్ష్యభాషకి సహజమైన శైలిలోనే అవసరమైతే చిన్న చిన్న వాక్యాలలో అనువాదం చేయొచ్చు.

11) అనువాద రచనలో భాషా సౌందర్యం, కవితా పద్ధతి ఉంటే ఉండవచ్చు, గానీ దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు.

12) తెలుగులో అనువాదం చేసేటప్పుడు మరియు, ఏదైతే, ఎప్పుడైతే వంటి ప్రయోగాలనూ, 'బడు, కలుగు' వంటి వాటిని వీలైనంత వరకూ రాకుండా చూడటం అవసరం.

'సచ్చిదానంద్' అనే మలయాళ రచయిత రచయితలు అనువాదానికి సులభంగా లొంగే మూలరచనలనే ఎంపిక చేసుకోవాలని, చేసిన అనువాదాలను ఒకసారి

శ్రద్ధగా సరిచూసుకోవాలి అని చెప్పారు.

అనువాదంలో సామెతలు, జాతీయాలు అనువదించడం అత్యంత కష్టమైన పని. అందుకోసం క్రింది సూత్రాలు పాటించాలని "అనువదించడం ఎలా?" అనే పుస్తకంలో గోవిందరాజు చక్రధర్ పేర్కొన్నారు. వచన సాహిత్య అనువాదాలు:

(4) అ) మూల భాషలోని సామెతలకు, జాతీయాలకు సమానార్థం ఇచ్చే సామెతలనే, జాతీయాలనే లక్ష్య భాషలో వాడాలి.

ఆ) అలా వీలు కానప్పుడు వాటికి తుల్యమైన సామెతలను సృష్టించగలిగితే సృష్టించాలి.

ఇ) అది కూడా సాధ్యం కాకపోతే మూలంలోని సామెతల, జాతీయాల స్ఫూర్తి వచ్చేలా చూడాలి.

ఈ) ఏదైనా స్వీకరణ సహజంగా కనిపించాలి గాని కృత్రిమంగా కనిపించకూడదు.

వచన రూపంలో ఉన్న మూలభాషా విషయాన్నికి చక్రధర గారు అనువాద సూత్రాలుగా ముఖ్యమైనవని 13 సూత్రాలు పేర్కొన్నారు. అవి క్రింది విధంగా ఉన్నాయి.

(5) 1) మూలంలోని క్రమంలో సహేతుకత లేదనిపించినా ఆ క్రమాన్ని మార్చే స్వేచ్ఛ తీసుకోకూడదు. అనువాదకుడు విధిగా ఆ క్రమపద్ధతిని పాటించాల్సిందే.

2) మూలంలోని భావాల క్రమాన్ని కూడా యథాతథంగా పాటించాల్సిందే.

3) మూలంలోని వాక్యాల అనుబంధాన్ని, పేరాగ్రాఫ్ కీ పేరాగ్రాఫ్ కీ మధ్య ఉన్న అనుబంధాన్ని తెంచేయకూడదు.

4) క్రియా విశేషణాలను క్రియల తర్వాత కానీ క్రియలకు ముందు కానీ వాడాలి. సందర్భాన్ని బట్టి ముందుంచాలో వెనుక ఉంచాలో నిర్ణయించాలి. మూలభాషలోని సహజత్వం తెలిసేలా తెలుగు వాక్య నిర్మాణాన్ని బట్టి క్రియావిశేషణాలను వాడుకోవటం ఉత్తమం.

5) సాధారణంగా కర్తకు దగ్గరలోనే క్రియ ఉండాలి. ఈ సూత్రం పాఠకుడు త్వరితంగా అవగాహన చేసుకోవటానికి తోడ్పడుతుంది.

6) ప్రత్యేకార్థవంతమైన భావాలను అనువదించేటప్పుడు మూలంలో ఉన్నట్టి పదాలనే వాడాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ అనవసరమైన పదాలను వాడకూడదు.

7) మూలంలో భావం గాంభీర్యంగా ఉంటే అనువాదంలో కూడా ఆ గాంభీర్యాన్ని ప్రతిఫలింపచేయాలి. మూలభాషలోని Spirit (స్ఫూర్తి) ని అనువాదం అనే దర్పణం లో చూపించాలి.

8) మూలంలో అలంకారికంగా చెప్పబడిన భావాలను అనువాదంలోనూ అలంకారికంగానే చెప్పాలి. ప్రశ్నోత్తరాల రూపంలో ఉంటే అదే విధంగా అనువదించాలి.

9) మూలంలోని సామెతలకు సమానార్థకమైన లక్ష్యభాషా సామెతల్నే వాడాలి.

10) అనువాదకుడు ఎక్కువ పదాలను వాడి వ్యాఖ్యాతగా మారిపోరాదు.

11) అనువాదకుడు శైలి కోసం మూలంలోని అర్థాన్ని చెడగొట్టరాదు. శైలి కంటే అర్థం ముఖ్యమని గుర్తించాలి.

12) వాక్యాలను అర్థాన్ని సందర్భాన్ని బట్టి పొడుగు వాక్యాన్ని పొడుగు గానే రాయడం లేదా రెండు మూడు చిన్న వాక్యాలుగా విడగొట్టడం చేయాలి.

13) మూలభాష లోని వ్యాకరణాలకు లక్ష్యభాష లో కచ్చితమైన సమానార్థకం అన్నివేళలా ఉండదు. అలాంటప్పుడు ఆ వ్యాకరణానికి దగ్గరగా ఉండే పదాన్ని ఎంపిక చేసుకోవాలి. కొత్త పదాలను సృష్టించడమూ తప్పు కాదు. అన్య భాషా పదాలను అనివార్యమైనప్పుడు స్వీకరించడమూ దోషం కాదు.

మాతృ భాష లో తప్పులు లేకుండా, అందంగా, సులభంగా వ్రాయడమే కష్టమైనప్పుడు (పరాయి భాష లో 'బాగా' రాయడం మరింత కష్టమన్నది మరువరాదు.) పరాయి భాష లోని భావాన్ని అందంగా ఆవిష్కరించడం మరింత కష్టమని మరువరాదు. అందుకే అనువాదం ఒక కళ, ఒక శాస్త్రం, ఒక శిల్పం, ఒక కఠోర దీక్ష.

* అనువాదం ఎలా చేయాలన్నది వాస్తవానికి అనువాద లక్ష్యం మీద ఆధారపడి ఉంటుంది.

ఉదా: అనువాదాన్ని ఒక వృత్తిగా చేసుకొని డబ్బు కోసం అనువాదం చేస్తున్నపుడు ఆ అనువాద పరమావధి అధికారుల/వినియోగదారుల అవసరాన్ని తీర్చడమే, పనిగడపడమే! అలాంటి అనువాద రచనను తీసుకొని ఇందులో శైలి చెడిపోయింది నుడికారం పోయింది వంటి తప్పులు వెదకటం వృథా!

* ప్రభుత్వ, అధికార పత్రాలు ; మూలగ్రంథాల విషయంలో యథాతథానువాదం సమంజసం.

వ్యావహారిక భాషోద్యమం – గురజాడ సేవ

ప్రయోగములకి కొత్త దారులే రాచబాటలు. గ్రాంథిక శైలిలో రచన చేయటం అదివరకు వేసిన దారుల వెళ్ళడం వంటిదే. వెలిచాలన్న ప్రత్యేకంగా వాడుక భాషా సరళులను పురస్కరించుకుని ప్రత్యేక పంథాలలో సాగే వచన రచనకే ఆధునికం అనే విశేషణం అలంకరించడం యుక్తం.

వ్యావహారిక భాషోద్ధరణకి జరిగిన అనేకానేక యుద్ధాలలో గురజాడవారు సృజనాత్మకమైన రచనలను ప్రయోగిస్తే శాస్త్రీయమైన వ్యాకరణ నిర్మాణాలలో బాసట ఇచ్చినవారు గిడుగు వారలు.

“సరే కళలు ప్రేమించువాళ్ళు దాన్ని – అనగా గ్రాంథిక భాషను – ఆరాధిస్తారు గాక. నా కట్టెలగ నా మాతృభాష సజీవమైన తెలుగు. “ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్” అనిపించుకున్న ఈ తెలుగులో మన సుఖాన్ని మన దుఃఖాన్ని వెల్లడించుకోవడానికి మనం యెవరికీ సిగ్గుపడటంలేదు గాని కాగితం మీద పెట్టడానికి మాత్రం మనలో కొంతమంది బిడియపడుతున్నారు!”

— గురజాడ.

వ్యావహారికాంధ్రం లేవదీసిన గిడుగు రామమూర్తి ఆనాటి పండితులెందరితో సుదీర్ఘ సమరాలు సాగిస్తూ ఉంటే శిష్య ప్రాయంగా గురజాడ అప్పారావు [illegible]

స్లైడ్ 8: ఉపక్రమించి నేను ఉదాహరణలు నిర్ధారించాను. ప్రపంచంలో మొదటి ముద్రాపత్రిక లో ఈ ఉదాహరణల్ని ప్రకటన కూడా రావాలి — తెలుగు అనువాదం లో అది

"గ్రామ్యం అని మారతారు పేరుపెట్టి పిలిచే వ్యవహారభాష ను (1) కావ్యరచనలో ప్రవేశపెడితే ఉత్తమ కావ్యాలకుండవలసిన గౌరవం దానికి పోతుందనే విమర్శ ను మనం తొలగించుకోలేము. ఎందుచేతనంటే కావ్య ప్రసక్తి, కావ్య ప్రయోగాలు నిర్ణయించేవి కావ్య. పాత కాలపు వ్యాకరణాల ఛందస్సులు కావ్య. భాషాశాస్త్ర విజ్ఞానం బాగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో అటువంటి మరి కొన్ని మన పొందుపరచుకోవాలి."

భాషాశాస్త్ర ప్రగతి భాషా స్వరూపాన్ని, ప్రయోగాల్ని నిర్ణయించేందుకు గాను మెరుగైన ప్రమాణాల్ని ఏర్పరచిన ఈ రోజుల్లో ....

ఆనంద గజపతి మహారాజు అప్పారావు గారిని విజయనగరం సంస్థాన చరిత్ర పరిశోధకునిగా నియమించాడు. తర్వాత అప్పారావు గారు కళింగదేశ (2) చరిత్రను రాయడానికి కావలసిన సామగ్రినంతా సమకూర్చుకున్నారు. ఆ గ్రంథాన్ని అచ్చు ప్రచురిస్తామని అంటే అది గ్రాంథిక భాషలోనే ఉండాలని విజ్ఞాన చంద్రికా గ్రంథ

మాట్లాడితే వారు లోకరా, గురజాడ గారంటారు ఒప్పుకోలేదు.
అప్పుడు ఆయన " నాది ప్రజల ఉద్యమం, దాని ఎవరికీ నాయకత్వం పెట్టేదానికి వదులుకోలేను " అన్నారు.
గురజాడ గారికి తన ఉద్యమం మీద అంత పట్టుదల, అంకిత భావం.

" మాట్లాడినట్టే సరిగ్గా రాయటం కాదా ఎవరికి సాధ్యం! అథవా రాసినప్పటికీ అందులో ఏమి పస ఉంటుంది? " అనే వారికి వ్యావహారికం లోని శక్తి విశిష్టత, ప్రత్యేక మాటలు తెలియటం లేదని జవాబిచ్చారు!

వాడుక భాష కి సంబంధించిన గురజాడ గారి మూల భావాలు (3)

— తెలుగు సాహిత్యాన్ని గొప్ప నాగరికతా సాధనంగా చేయాలనుకుంటే దానిలోని అనవసరమైన, వాడుకలో లేని పదాలను తప్పించి తొలగించి వేయాలి.
— తె. సా. భా., సంప్రదాయం తెలుగువారి మీద రుద్దబడిన పెద్ద ప్రతిబంధకాలు. సమస్తను ప్రశ్నించేవారు, వాటిని ప్రశ్నించాలనుకుంటే ప్రశ్నించవచ్చును.
— తెలుగులో మౌలిక సాహిత్య భాషను రూపొందించటానికి వాదోపవాదాలు సాహిత్య గొప్ప రచయితలు దాని రాసి సృష్టి చేయాలి. అందుకని కోసం మనం కొంత సిద్ధపడి ఉండాలి.

వాడుక భాష ఆవశ్యకత గురించి ఆది

ఉద్యమ రూపంలో మొదలవడానికి సుమారు 20

సామ్రాజ్యం ఉండగ, కన్యాశుల్కం తొలి (1897) లో గురజాడ దానికి గట్టి ప్రాతిపదిక వేశారు; రెండో కూర్పు పీఠికలో (1909) ఆ ఉద్యమ ఆదర్శాన్ని (కన్యాశుల్కం తె.సా.చ. లో మహత్తర ఘట్టంగా చెప్పు కొందగ్గది) వివరించారు. గ్రాంథిక భాషా వాదులతో వాదోపవాదాల్లో గిడుగు రామమూర్తి (1863-1940) తో కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో [illegible]. [illegible], దీక్ష [illegible] అలవాటును; సంప్రదాయం పేరి సంస్కృతం అనుసరించిన గ్రాంథిక భాష అలవాటును తెలుగు దేశి వాడుకలోనూ, అందమైన రచనలలోనూ ముఖ్యంగా నిరూపించి మాట్లాడే భాషను సాహిత్యంలో స్థాపించారు.

కన్యాశుల్కం తొలి కూర్పు ద్వారా వ్యావహారిక భాషకు ఉత్తమ సాహిత్య స్థానాన్ని కల్పించి దాని పీఠికల్లోనూ, వ్యాసాలలోనూ, ఉద్యమరీతి గిడుగు మహోధృతంగా సాగించిన వ్యావహారిక భాషోద్యమానికి అంకురార్పణ చేసిన ఘనత; ఆ వాదానికి ప్రామాణిక కల్పన చేసిన ఘనత గురజాడది. అతి ప్రాచీనమైన బిల్హణీయ కథను వాడుక భాషలో నాటకంగా వ్రాయించిన ప్రజ్ఞ; వాడుక భాషను కావ్యశిల్పంలో మెరిపించిన ఊహ. ఎంతో శ్రమ పడి కళింగ చరిత్ర రచనకు విషయ సామగ్రిని సేకరించి అది వాడుక భాషలో కొండంతగా ప్రయోగాత్మకంగా వ్యక్తపరచగా నిరూపించిన అపూర్వ సంకల్పం.

మూల ద్రావిడ భాషకు తెలుగుకు ఉన్న సంబంధం ప్రధానంగా ప్రాతిపదికలోని శబ్దాల ద్వారా అవగాహన చేసుకోవచ్చు.

తెలుగు లోని చాలా పదజాలం మూల ద్రావిడ పదజాలంలో వర్ణవ్యత్యయం[1] జరిగి ... ధ్వని మార్పులతో రూపొందినది.

ఉదా: * మారుత > ప్రొద్దు
* మరం > మ్రాను
* పురం > ప్రోలు

కొన్నిట్లో తాలవ్యీకరణం[2] జరిగింది
ఉదా: * కిళ్ళు > చిళ్ళు
* కల > చెల
* కెయ్ > చేయు

కొన్ని చోట్ల సరళాదేశం[3] కన్పిస్తుంది.
ఉదా: * ... > ...
* పకల > పగలు

పదాంత ప్రవృత్తుల ద్వారా తెలుగు లో మూల ద్రావిడం తో గల సంబంధం స్పష్టంగా కన్పిస్తుంది.
బహువచన[4] ప్రత్యయంగా ప్రాచీనాంధ్రంలో ఉన్న 'రు' మూలద్రావిడ *ర్ నుంచి వచ్చింది.
ఉదా: వేటగాండ్రు, మన్నారు
ప్రాచీన, ఆధునికాంధ్రాలలో మనుష్యు, మనుష్యులు
బహువచన ప్రత్యయం 'లు' కన్పిస్తూ మూల ద్రావిడ

*కళ్ నుంచి మరికొన్ని చోట్ల *ళ్ నుంచి వచ్చింది.

ఉదా: చెలుకలు < *కళ్ + కళ్

ఏనుగులు < *యాన్తై + కళ్

గోడలు, గదులు లో లు < *ళ్

5 విభక్తి ప్రత్యయాలు చాలా వరకు తెలుగులో స్వతంత్ర పదాలు లేదా ఉండడం వల్ల మూల ద్రావిడ భాషలో విస్తృతమైన విభక్తి వ్యవస్థ లేదని చెప్పవచ్చు. మూల ద్రావిడం నాటికి సమాసాలు గా ఉన్న రూపాలే క్రమంగా పరిణామం చెంది లోని ఉత్తర పదాలు తెలుగులో ప్రత్యయాలయ్యాయి.

6 లింగ వ్యవస్థ విషయంలో చాలా వరకు మూల ద్రావిడం లో చాలా దగ్గర సంబంధం కలిగి ఉంది. తెలుగులో ... భేదం పాటించబడుతుంది. మనుం లో మహత్, మహతీ భేదం ... స్త్రీ లింగ వ్యవస్థ బహువచనం లో ... కనబడుతుంది. ఉత్తర ద్రావిడ భాషల్లో కూడా ఇదే వ్యవస్థ ఉండడం, ... మహతీ ... ప్రత్యయాలు దక్షిణ ద్రావిడ భాషల్లోని - ... వంటి ... ఉండడం వంటి ఆధారాల ద్వారా మొదట్లో స్వతంత్ర పదాలై తెలుగులో లింగ వ్యవస్థ ఉండేదని మనము ద్రావిడం ఊహించవచ్చు.

7 సంఖ్యా వాచకాల విషయంలో కూడా తెలుగు కు మూల ద్రావిడానికి దగ్గర సంబంధం ఉన్నది. ఒకటి నుంచి పది వరకూ గల తెలుగు సంఖ్యావాచకాలు వరుసగా *ఒన్ఱ్ *ఇరంటు *మూన్ఱ్ *నాల్ *కై *చాఱ్ *ఏఴ్ *ఎణ్ *తొణ్ *పత్ అనే మూల ద్రావిడ

రూపాల నించి వచ్చినవే. తెలుగు నేరుగా మూలద్రావిడ * నుండే 60
నుంచి విడిపడింది.

విశేషణ[8] ప్రత్యయాలు ద్రావిడ భాషలు అన్నింటిలోనూ ప్రత్యేకంగా కనబడుతున్నాయి. కనుక తెలుగులోని విశేషణ ప్రత్యయాలు కూడా మూలద్రావిడం నుంచే వచ్చి ఉండాలి.

తెలుగు లభించే అసమాపక క్రియలు[9], ధాతుజ విశేషణాలు[10] మూలద్రావిడంలో కూడా ఉండి ఉంటాయని ఈ రూపాలు మిగిలిన ద్రావిడ భాషలలో కూడా ఉండడాన్ని బట్టి ఊహిస్తున్నారు. అలాగే వ్యతిరేక[11] ప్రత్యయం కూడా మూలద్రావిడం లోనే ఉండి ఉంటుందని కనుక వ్యతిరేక క్రియా[12] నిర్మాణం ఉండడం ఇది మూలద్రావిడం నుంచే తెలుగుకు సంక్రమించిన లక్షణమని భావిస్తున్నారు.

[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

ప్ర! తెలుగు భాషా ఆధునీకరణంలో వివిధ సాహిత్యోద్యమాల పాత్రని వివరింపుము.

Ans: ఆధునిక పరిస్థితులకు, ఆధునిక అవసరాలకు ఆధునిక భావాలకు అనుగుణంగా భాషలో ఏర్పడే మార్పును "భాషా ఆధునీకరణ" అంటారు. తెలుగు భాషా ఆధునీకరణ దిశలో జరిగిన మొట్టమొదటి పెద్ద మార్పు గ్రాంథిక భాషా స్థానంలో వ్యావహారిక భాష ప్రమాణభాషగా రూపొందడం. ఈ పరిణామానికి వ్యావహారిక భాషోద్యమంతో పాటు అనేక సాహిత్యోద్యమాలు దోహదం చేశాయి. సాహిత్యోద్యమాలు మరో అడుగు ముందుకేసి భావాలలో పరివర్తనను తెచ్చి భావాల తర్వాత ఆధునీకరణ సాధించి తద్వారా భాషా ఆధునీకరణకు తోడ్పడ్డాయి. ఆయా ఉద్యమాల భావజాల నేపథ్యంలో ఎన్నో నూతన పదాలను కూడా భాషకు అందించాయి.

తెలుగులోని వివిధ సాహిత్యోద్యమాలకు ఆధారమైన రచనలు చేసిన వారంతా దాదాపుగా పాశ్చాత్య వాఙ్మయానుగామాన ఫలితంగా ఆధునీకరణ కాంక్ష గలవారే. భాషా ఆధునీకరణకు వ్యావహారిక భాషా ప్రయోగం అవశ్యకమన్నది వారి అభిప్రాయం.

ఆధునిక భావాల్లో ముఖ్యమైనది గతాన్ని, సంప్రదాయాన్ని నిరసించి కొత్తదనాన్ని కాంక్షించడం. గ్రాంథిక భాష గతానికీ సంప్రదాయానికీ ప్రతీక కావడం వల్ల ఆధునికుల భావప్రేరణ, భావాలు దానిని వ్యతిరేకించను ఉల్లంఘించాయి.

ఆధునికతా భావన లో ఉన్నత వర్గాల పట్ల వ్యతిరేకత , సామాన్య ప్రజానీకం పట్ల అనుకూలత ఒక ముఖ్య లక్షణం. వ్యావహారిక భాష ప్రజల భాష అనే నినాదం ప్రజాస్వామ్య భావాలు తెలియజేయడానికి దారి తీసి ఉద్యమాలుగా వచ్చింది. వాడుక భాష ప్రజల భాష అనుసరించడం వల్లనే వివిధ సాహిత్య ఉద్యమాలు దారి తీసి పెద్దపీట వేశాయి.

సంస్కరణోద్యమ సాహిత్యం (క్రీ.శ. 1890-1920)

బ్రహ్మసమాజం, ఆర్య స, దివ్యజ్ఞాన సమాజం, వితంతు పునర్వివాహ, సంఘ సంస్కరణ లో ~~స్త్రీ స్వేచ్ఛ , స్త్రీ విద్య లాంటివి~~ సహపంక్తి భోజనాలు, వితంతు వివాహాలు

"గురజాడ" కన్యాశుల్కం 'మూఢ నమ్మకాలు' 'వేశ్యావాదం' వంటి ~~...~~ వ్యావహారిక భాషోద్యమానికి గురజాడ సేవ ఎంతో గొప్పది! కొత్త పదాలు భాష లో ప్రాచుర్యం పొందాయి.

(గురజాడ రచనలు వాడుక భాష)

~~'స్వాతంత్ర్య మహిళ' అని స్త్రీ తనపై తాను ఆధారపడే స్థితి కల్పించ రాదను అని మనుస్మృతిలో (అర్థం) చెప్పబడింది. అదే అర్థం ఆధునికతలో ఈ అర్థం మారి స్త్రీలకు స్వేచ్ఛ కావాలి అనే అర్థం సంస్కరణ ఉద్యమ భావాలు భాగంగా ఈ కాలంలో వచ్చింది. సంస్కరణ ఉద్యమ భావాలు ఆలోచనలు మార్చాయి.~~

సాహిత్యం కూడా జాతీయోద్యమం (క్రీ.శ. 1890-1950)

తెలుగు భాష ఆధునికీకరణ లో ప్రముఖ పాత్ర వహించింది. అందువల్ల మనం ఎన్నో వేల సంవత్సరాల నుండి ఒక జాతి గానే ఉన్నాం. కానీ రాజకీయంగా ఒక జాతి గా వలసవాదాన్ని వ్యతిరేకించి పరాయి పాలకుల పై తిరగబడటం ఆధునిక కాలంలోనే జరిగింది. ఫలితం గా 'జాతి'(1) అనే పదానికి ఆధునిక nation అనే జాతీయతా అనే స్ఫూర్తిని నిచ్చే అర్థం జాతీయోద్యమం వల్లనే ఏర్పడింది. ఈ ఉద్యమ కాలం లో పాశ్చాత్య విద్య , పాశ్చాత్య

జాతీయోద్యమాల వల్ల ఉద్యమాల వల్ల మన భాష ఎంతో ఆధునికతను పొందింది. స్వరాజ్య[2], సమానత్వం, స్వాతంత్ర్యం వంటి పదాలు ప్రాచుర్యం పొందాయి. పూర్వం 'వాడు స్వతంత్రుడు' అని తిడుతూ వాడేవారు. కాని ఈ ఉద్యమం వల్ల స్వాతంత్ర్యం[3] మంచి మాట గా ఏర్పడింది. ఇలా మంచి మాటగా రావడం భావాల పరం గా భాషలో వచ్చిన ఆధునికత కు నిదర్శనం. ప్రాచీన గ్రంథాల్లో లేని 'భరతమాత'[4] పదం లాని భావం ఆధునికమైంది. పూర్వం జన్మభూమి[5] అంటే వ్యక్తి పుట్టిన ఊరు, దేశభక్తి అంటే తమ ప్రాంతానికి మాత్రమే విధేయుడుగా ఉండడం కాని జాతీయోద్యమం తర్వాత భారతీయులందరికీ జన్మభూమి భారతదేశం, దేశభక్తి అంటే భారతదేశానికంతటికీ విధేయులై ఉండడం గా మారిపోయింది. అలాగే 'సత్యాగ్రహం'[6], 'అహింస' లాంటి పదాలకు శబ్దపర అర్థాలకు విస్తృతమైన అర్థాన్ని గాంధీజీ కల్పించారు.

జాతీయోద్యమ కాలం లో దేశంలోని ఇతర భాషల్లో వచ్చిన జాతీయభావ ప్రేరిత సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించడం[8] చేరడ, భాష అభివృద్ధికి ఇది కూడా తోడ్పడింది. ఖద్దరు, చరఖా, బంద్, హర్తాల్ కాంగ్రెసు, కమిటీ, మీటింగు, పికెటింగు వంటి ఎన్నో అన్యదేశ్యాలు[9] తెలుగు భాష లో చేరాయి. ~~'విప్లవం' ఆ పూర్వం అరాచకం అన్న అర్థంలో వాడితే ఈ కాలంలో దానికి మంచి అర్థం (— అకస్మాత్తుగా వచ్చే ఆకాంక్షణీయమైన మార్పు) ఏర్పడింది. అందుకే 'విప్లవం వర్ధిల్లాలి (ఇంక్విలాబ్ జిందాబాద్)' అనగలిగారు.~~

ఆధునిక సాహిత్యం ఉద్భవమైన భావకవిత్వ ఉద్యమం తన ప్రకృతి, పల్లెల అనుభూతుల ద్వారాలో భాగంగా గ్రామీణ భాష కు గ్రామీణ భావాలకు పెద్దపీట వేసింది.

7 గాంధీ గారి సత్యాగ్రహోద్యమాల వలన "సత్యాగ్రహం", "నిరాహార దీక్ష", "సహాయ నిరాకరణ" వంటి పదాలు తెలుగు భాష లో విరివిగా వాడుకలోకి వచ్చాయి.

ఈ కాలంగా భావకవిత్వోద్యమం కమ్యూనిస్టు ఉద్యమం చెప్పే
ఆధునిక ప్రయత్నాలలో భాగంగా వ్యావహారిక భాషను కొంతమేరకు
కవిత్వంలో ప్రవేశపెట్టింది. కాల్పనిక ఉద్యమం కవిత్వంలోకి
ఆలోచనల్లో, వస్తువులో, తద్వారా భాష లో ఆధునికత తెచ్చింది. ఫలితంగా,
ఇంతవరకు రైతుల గురించి (2) గొల్లవాడి గురించి చెప్పడం సాధ్యమైందిగా
చూసేవారు కాని ఈ ఉద్యమ ప్రభావం లో అలాంటి భావం
ఫలితంగా వారి జీవనశైలి కి చెందిన ఎన్నో పదాలు సాధనంగా ప్రాచుర్యం పొందాయి
పోవడమే గాక గడ్డిపూల మీద కూడా కవితలల్లారు. భావ
కవిత్వోద్యమం లో భాగమైన నండూరి వారి 'ఎంకిపాటలు'
w/s మాండలిక (3) భాష ని యథాతథం గా సాహిత్యభాష
గా వాడటాని [illegible] సంచలనం సృష్టించింది.

'గుండె గొంతుక లోన కొట్లాడుతాది
కూరుండనీదురా కూసింత సేపు'

అన్న మాటల్లోని మాండలికం గ్రాంథిక
భాష పై ఆధునికత ఎగరేసిన విజయకేతనం.

చలం (4) లాంటి తీవ్ర కాల్పనిక వాదులకు
వారి సంప్రదాయ నిరసన, స్వేచ్ఛాకాంక్షలకు వ్యావహారిక
భాషా ప్రయోగం ఒక మార్గంగాను, ప్రతీకగాను అయింది.
గ్రాంథిక భాషా సంబంధ వస్త్రాల నుంచి తెలుగుభాషను
విడిపిస్తూ : అనుభూతి లో చలం అలాంటి రచయితలు [redacted]
వాడుక భాషను సాహిత్యంలో ప్రవేశపెట్టారు.

కాల్పనిక ఉద్యమం ద్వారా 'స్వేచ్ఛ' (5) వంటి
పదాలకు మంచి అర్థాలు వచ్చాయి. వ్యక్తి, (6) సమాజం

అది విభాగం ఇందులోకి వచ్చింది. ఈ పదాలు వేటికవే అయినా ఈ రెంటి మధ్య విరోధం ఉందేమోనన్న భావన ఈ ఉద్యమం లోకి కలిగింది.

ఆధునికతలాగే మత వ్యతిరేకత కూడా భాగమే. అందుకే ఆధునిక సాహిత్య ఉద్యమాల్లో పుణ్యం, పాపం వంటి మతసంబంధ పదజాలానికి బదులుగా మంచి, చెడు వంటి పదాల్ని వాడటం అధికంగా చేశారు. నిజానికి ఇవి మత గ్రంథాల ఆధారంగా రావటం జరిగింది. మంచి, చెడులను సాంఘిక వ్యక్తిత్వంగా చూడడం మొదలైంది.

వామపక్ష ఉద్యమంలాగ ప్రారంభమైన సాహిత్య చరిత్ర అంటే ఉన్నతవర్గాలు చేసిన దోపిడి చరిత్ర అనే అభిప్రాయం ఉండటం ఈ దోపిడి వ్యవస్థను బలపరిచేందుకు ఉద్యమాల భాగంగా ఆవిష్కరించిన సంస్కృతిని, భాషను, భావాలను కూడా వ్యతిరేకించాలనే అభిప్రాయం ఉండడం చేత వారు గ్రాంథిక భాషా[1] వ్యతిరేకులయ్యారు. ప్రాచీనుల భాషా సూత్రాలు, లక్షణాలు మొదలైనవి ఉన్నత వర్గాల వారి భాషగా వారిచేత ఆదరింపబడింది. ఫలితంగా అభ్యుదయ సాహిత్యోద్యమం ప్రాచీనుల భాషా ప్రయోగాలకు పెద్ద వ్యతిరేక ప్రతిరూపమిచ్చింది.

'శ్మశానాల వంటి నిఘంటువులు దాటి
వ్యాకరణాల సంకెళ్ళు విడిచి
ఛందస్సుల సర్ప పరిష్వంగం వదలి
వడిగా, వడివడిగా ...'

అభ్యుదయ (విప్లవోద్యమం)/ సాహిత్యోద్యమం ప్రాచీనుల

భాషను ఉన్నత చేస్తుంది.

అభ్యుదయ ఉద్యమం 'సమానత్వం' కి కొత్త అర్థం తెచ్చింది. 'మార్పు' (2) ఆధునిక కాలంలో వచ్చి రకరకాల విశేషణాలతో వివిధ మార్పులు వచ్చాయి.

వివిధ రకాల స్వాతంత్ర్యాలూ (వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం) (3) సమానత్వాలూ వచ్చాయి. అభ్యుదయ ఉద్యమం విప్లవంతో అనుకూలంగా ఆలోచనలు ప్రోది చేసింది. ఆర్థిక సమానత్వం, మార్పులు వంటి పదాలు ఈ ఉద్యమం లో ప్రాచుర్యం పొందాయి. ఇటీవల వీటికి బదులుగా 'సాధికారత' పదాన్ని వాడడం భాష మరింతగా ఆధునీకరణం చెందడాన్ని తెల్పుతుంది.

'అభ్యుదయ సాహిత్యం' వల్ల 'ఆర్థిక దోపిడి' 'మిగులు విలువ ఉత్పత్తి' 'బూర్జువాలు' 'ఎర్రజెండా' 'సమసమాజం' 'కార్మికలోకం' 'గతితార్కిక భౌతికవాదం' తెలుగు భాషలో విరివిగా చేరింది. వంటి మార్క్సిస్టు (4) పదజాలం 'వర్గ పోరాటం' అంటే (ధనిక - బీద) పెట్టుబడిదారుడు - కార్మికుల మధ్య పోరాటం అని నిర్దిష్ట అర్థం ఏర్పడింది. అంతర్జాతీయంగా ఆలోచించడం, అంతర్జాతీయ సమాజం లో భాగంగా మన సమాజాన్ని చూడడం వంటి ఆధునిక భావాల్ని రూపొందించింది.

జాతీయోద్యమ సాహిత్యం వలన 'వలస వాదం', 'సామ్రాజ్యవాదం' (10), 'వారసత్వం', 'జాతీయత' 'స్వదేశీ' 'బహిష్కరణ' 'విభజించి పాలించు' 'దేశభక్తి', 'సత్యాగ్రహం', 'నిరాహార దీక్ష', 'వందేమాతరం' 'సహాయ నిరాకరణ' 'శాసనోల్లంఘనం' 'ఉప్పు సత్యాగ్రహం' వంటి పదాలెన్నో తెలుగు భాష లో నిర్దిష్ట అర్థాలతో వచ్చి చేరాయి.

క్రమంగా విప్లవ చరిత్ర, స్త్రీవాద, దళితవాద ఉద్యమాలు తెలుగు సాహిత్యం లో ఆధునికానంతర (Post-modern) సాహిత్యోద్యమాలు గా వచ్చాయి. వీటిలో ఒక్కొక్క ఉద్యమం ద్వారా ఎలాగ కొత్త పదజాలం ప్రవేశించింది. ఉదాహరణకి 'సభాధ్యక్షుడు' అనడం పోయి స్త్రీ-పురుషులిద్దర్నీ సూచించేలా 'సభాధ్యక్షులు' అనడం పరిపాటుగా మారింది. పూర్వం పురుషులే అన్నిటా ఉండేవారు కాబట్టి 'ఎవడయితే' అంటుండేవారు, కాని స్త్రీవాద ఉద్యమ ప్రభావం లో 'ఎవరయితే' అని ఇద్దర్నీ కలుపుకుని చెప్పే పదాల వాడకం పెరిగింది. స్త్రీల శారీరక, మానసిక స్థితులకి చెందిన పదజాలాన్ని అంతకు ముందెన్నడూ లేనంత విస్తృతంగా నిర్మొహమాటంగా వీరు తమ సాహిత్యంలో ప్రయోగించారు. దళితవాద ఉద్యమ ప్రభావం లో భాషలో కుల వివక్ష నిర్మూలనోద్యమం, భావజాలం ప్రతిఫలించింది.

పూర్వం మాల, మాదిగ కులాలను చెప్పుకోవడానికి సంకోచించేవారు. వాటికి బదులుగా 'హరిజనులు' అనేవారు. తరచూ చదువుకునేవారు SC, ST లు అంటుండేవారు. దాదాపుగా మాల, మాదిగ అనడం నిందార్థాలు గా ఉండేవి. కాని ఆధునికత దీనికి వ్యతిరేక పరిస్థితిని సృష్టించింది. ఒకప్పుడు కులం పేరు ను చెప్పుకోడానికి చిన్నబుచ్చుకునే వాళ్లు ఇప్పుడు తమ కులాన్ని చెప్పుకోవడం గర్వంగా భావిస్తున్నారు. తమ కులాల పేర్లను ఒక విశేషణం గా పెట్టుకోవడం దళితవాద ఉద్యమం లో వ్యాప్తిలోకి వచ్చింది.

దళిత పదమే ఆధునికం! దళితుల వృత్తి పరిభాషలు సాహిత్యంలో ప్రాముఖ్యం దానితో పొందాయి.

సాహిత్యోద్యమాల్లో భాగంగా వచ్చిన ప్రక్రియా పరమైన మార్పులూ భాషా ఆధునికీకరణ ను వేగవంతం చేశాయి. పద్యం, గేయం వంటి ప్రక్రియలు గాకుండా, వచన కవిత కొత్త ప్రక్రియగా స్థిరపడడం వల్ల వచన ప్రక్రియలకి ప్రాధాన్య

అల్ప ప్రయత్నాలు అల్ప భాష అనే మాత్రం వ్యావహారిక భాషను
వాచక/కావ్య భాషగా మార్చింది. వచన కావ్య ఉద్యమం ఈ
పరిణామానికి ఎంతగానో దోహదం చేసింది.

పట్టాభి, శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు మొదలైన
వారు వ్యావహారిక భాషను కవితల్లో ప్రవేశపెట్టారు. గురజాడ
నాటకాలు, కథానికలలో వ్యావహారిక భాష ప్రవేశపెట్టారు. వీటిలో లేని
గ్రాంథిక భాష పునరుద్ధరించబడినా చివరికి 1930 తర్వాత కథానికల్లో
1940 తర్వాత నాటకాలలో వ్యావహారిక భాష వచ్చింది. నవలలోనికి
వ్యావహారిక భాషని చలం ప్రవేశపెట్టాడు. పత్రికలలోకి
తాపీ ధర్మారావు, గిడుగు రామమూర్తి ప్రభావం వలన వ్యావహారిక
భాష వచ్చింది. ఇలా వివిధ ప్రయత్నాల ద్వారా ఆయా ప్రాంతాల
భాష మరియు వాడుక భాష ప్రాచుర్యాన్ని పెంచి భాషని
ఆధునీకరణం చేశారు.

ఇది ప్రారంభంలోనే రాయాలి!

~~నిఘంటువుల~~ ద్వారాను (1) వ్యావహారిక భాషని
ప్రమాణ్య భాషగా స్థిరపర్చడం ద్వారా, (2) వివిధ ఉద్యమాల
ప్రాముఖ్యం
విలక్షణ భావజాలం పునాదిగా గల కొత్త పదజాలం ఆవిర్భవించడం
ద్వారా, (3) అన్యభాష నుంచి వచ్చిన పదాలకి ఉద్యమ సంస్కృతి వల్ల
నూతన అర్థాలు అర్థాన్ని కల్పించడం ద్వారా, తెలుగు భాషని
ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించాయి.